క్లుప్తంగా

సమస్యలకు వెంటనే పరిష్కారం



సమస్యలు తెలుసుకుంటున్న వెంకటేశ్‌యాదవ్

బోడుప్పల్: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు గుర్రాల వెంకటేశ్‌యాదవ్ అన్నారు. 24వ డివిజన్ పరిధిలోని గణేష్‌నగర్ కాలనీలో ఆదివారం ఆయన ఇంటింటికీ తిరిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని సమస్యలకు వెంటనే పరిష్కారం చూపుతామన్నారు.

ఆర్థిక సాయం

మౌలాలి: మౌలాలి బండ చెరువు వద్ద ఇటీవల మృతిచెందిన బాలుడు యువన్ తల్లిదండ్రులను మేడ్చల్‌-మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. యువన్ తండ్రి మహేష్‌యాదవ్, నాయకులు రామ్‌చందర్, శ్రీనివాస్, ఉమేష్‌సింగ్, శ్రీనివాస్‌గౌడ్, వినోద్‌యాదవ్, వంశీ ముదిరాజ్, బుచ్చిబాబు, సూర్యప్రకాష్, వాసు, మధు, మజ్జీద్, సాయి, రాజేష్‌గౌడ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

మెగా వైద్య శిబిరం



హెచ్‌బీకాలనీలో శిబిరాన్ని ప్రారంభిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి

కుషాయిగూడ: మధుర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కిమ్స్, అభినవ్ కంటి ఆసుపత్రుల సహకారంతో ఆదివారం హెచ్‌బీకాలనీలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని మధుర చారిటబుల్ ట్రస్టు చైర్మన్, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. సుమారు 800 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. పోలేపాక అంజయ్య, జలగం వెంకటేష్, ఉమేష్‌గౌడ్, సాంసన్, రిజ్వాన్, యాకయ్య, మల్లికార్జున్, నవీన్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన



హబ్సిగూడ: ప్రతిమ ఆస్పత్రి ఆధ్వర్యంలో హబ్సిగూడ డివిజన్ గాంధీ గిరిజన బస్తీ కమ్యూనిటీ హాల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బీజేపీ నాయకులు రవి, ప్రవీణ్, పర్తియానాయక్, భరత్, రాజు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభినవ్ క్షేమం

ఉప్పల్: స్కూల్ నుంచి శనివారం వెళ్లిపోయిన రామంతాపూర్ వెంకటరెడ్డి ప్రాంతానికి చెందిన ఎల్లాచారి కుమారుడు అభినవ్(11) క్షేమంగా తల్లిదండ్రుల వద్దకు చేరుకున్నాడు. జూబ్లీ బస్‌స్టేషన్‌లో ఉన్నట్లు సమాచారం అందుకున్న ఉప్పల్ పోలీసులు అక్కడికి చేరుకుని అభినవ్‌ను తల్లిదండ్రులకు అప్పగించారు.

శేషశైలావాస.. శ్రీవేంకటేశా..



మల్కాజిగిరి: ఆనంద్‌బాగ్ లక్ష్మీ వేంకటేశ్వర దేవస్థానంలో ధనుర్మాస పూజలు ఘనంగా కొనసాగుతున్నాయి. సుమారు 2,400 దీపాలతో దీపోత్సవం నిర్వహించారు. ఈవో రవీందర్‌రెడ్డి, ప్రధాన అర్చకులు ముడుంబై వెంకటరమణాచార్యులు, అర్చకులు తులసిరమణాచార్యులు, క్లర్క్ సుధాకర్ పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు.

సీసీ కెమెరాలతో కాలనీలు క్షేమం



ఉప్పల్ సత్యానగర్‌లో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రజితారెడ్డి

ఉప్పల్: ప్రతి కాలనీలో అసోసియేషన్లు చొరవ తీసుకుని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందముల రజిత పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. సీసీ కెమెరాలతో చాలా వరకు నేరాల నియంత్రణ ఉంటుందన్నారు. ఉప్పల్ డివిజన్ పరిధిలోని సత్యానగర్‌లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత నిధులతో సత్యనగర్ కాలనీ వాసులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలిచారన్నారు. మిగిలిన కాలనీ ప్రతినిధులు కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే కాలనీవాసులు మరింత క్షేమంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు పోగులు దయాకర్‌రెడ్డి, ఎల్లారెడ్డి, కాటెపల్లి విజయ్‌కుమార్, సత్యనారాయణ, ఉప్పల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వార్షిక క్రీడోత్సవాలు



విజేతలకు బహుమతులు అందజేస్తూ..

అల్వాల్: అల్వాల్ మండల పరిధిలోని త్రివేణి పాఠశాలలో గురువారం ప్రారంభమైన వార్షిక క్రీడా సంబురాలు ఘనంగా ముగిశాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ క్రీడాకారిని స్వరాజ్యలక్ష్మీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల నిర్వాహకులు చదువుతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, మెమొంటోలు అందజేశారు. కార్యక్రమంలో సుబ్బారావు, చిక్రి, వెంకట్‌రావు, శ్రీసుధా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి

మల్లాపూర్: సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి అన్నారు. నాచారం డివిజన్ ఇందిరానగర్ కాలనీలోని పలువురు బీజేపీ, బీఎస్పీ ఇతర పార్టీల నాయకులు ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో సంజన్న, శ్రీధర్, సుజాత, మనోహర్, బాలయ్య, శ్రీశైలం, ఆదిలక్ష్మీ, శ్రీనాథ్, స్వామి, శంకర్, మహేష్, శ్యామ్, చాంద్‌పాషా, సయ్యద్ అఫ్సర్, సత్యనారాయణ, విష్ణు ఉన్నారు. బీఆర్‌ఎస్ నాచారం డివిజన్ అధ్యక్షుడు మేకల ముత్యంరెడ్డి, నాయకులు సాయిజెన్ శేఖర్, వెంకటేశ్వర్‌రెడ్డి, సుధాకర్, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, అంజి, రామకృష్ణ, శ్రీరామ్‌సత్యనారాయణ, విఠల్‌యాదవ్, రాజశేఖర్, రఫిక్, కరుణాకర్, అశోక్, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న పలువురు

రూ.23 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు



డ్రైనేజీ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ సునీత

మౌలాలి: మౌలాలి డివిజన్ క్రియేటివ్‌నగర్‌లో రూ.23 లక్షలతో నిర్మించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్‌యాదవ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎన్నో ఏళ్లుగా కాలనీ వాసులు డ్రైనేజీ, వరదతో ఇబ్బందులు పడుతున్నారని, అండర్ గ్రౌండ్ డ్రైనేజీతో సమస్యకు పరిష్కారం లభించిందన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు లోకనాథం, రవీందర్, అప్పారావు, ప్రసాద్, పరమేష్, గణేష్, బ్రహ్మచారి, కోటేశ్వర్ రావు, వేణుగోపాల్, పద్మ, బీజేపీ నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, సాయిబాబు, శివగౌడ్, రాము, రమణ, కిరణ్, శేఖర్ పాల్గొన్నారు.

ఐక్యంగా ఉంటేనే కాలనీల అభివృద్ధి



వీరారెడ్డినగర్ కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ బుచ్చిరెడ్డి



కేలండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ మేకల సునీతయాదవ్



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు

బోడుప్పల్: కాలనీవాసులంతా ఐక్యంగా అభివృద్ధి కోసం కృషి చేద్దామని బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి అన్నారు. వీరారెడ్డినగర్ కాలనీ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్ ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కాలనీ సంఘాలు, ప్రజాప్రతినిధులు కలిసి మౌలిక వసతుల కల్పనకు నడుం బిగిద్దామన్నారు. బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రొద్దుటూరి శోభారాణి, జడిగె మహేందర్‌యాదవ్, వీరారెడ్డినగర్ కాలనీ అధ్యక్షుడు చింతమాన్ నగేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి పి.బస్వారెడ్డి, కోశాధికారి కోట్ల రవీందర్, కాలనీవాసులు పాల్గొన్నారు.

యాదవ సంఘం ఆధ్వర్యంలో..

హబ్సిగూడ: పీర్జాదిగూడ కార్పొరేషన్ యాదవ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను ఆదివారం హబ్సిగూడలో ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు పాశం బుచ్చియాదవ్, సలహాదారులు గుండాల సత్యనారాయణయాదవ్, ఐలయ్యయాదవ్, వెంకటేష్ యాదవ్, మధుయాదవ్, రాజుయాదవ్, అయోధ్యయాదవ్, దేవేందర్‌యాదవ్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, రవికుమార్, సుధాకర్ ఉన్నారు.

హిల్‌టాప్ కాలనీ ఆధ్వర్యంలో..

గౌతంనగర్: హిల్‌టాప్ కాలనీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను స్థానిక కార్పొరేటర్ మేకల సునీతయాదవ్ ఆదివారం ఆవిష్కరించారు.

గోదా రంగనాథస్వామి ఆలయంలో..

కుషాయిగూడ: హెచ్‌బీకాలనీ గోదా రంగనాథ స్వామి ఆలయ కేలండర్‌ను ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి, జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, గడ్డం రవికుమార్, సుధాకర్, జంపాల్‌రెడ్డి, నవీన్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన కేలండర్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్‌రెడ్డి, ప్రభుదాస్‌ల చేతులమీదుగా ఆదివారం మల్లాపూర్ అంబేద్కర్ భవన్‌లో ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ నాయకులు సాయిజెన్‌శేఖర్, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాబురావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, మల్లాపూర్ అధ్యక్షుడు అనంతరామ్, కార్యదర్శి స్వామినాథన్, నర్సింహ, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రవీణ్, వాసుగౌడ్, సుధాకర్, వెంకటేశం, వేణు, యాదగిరి, దత్తు, నిరంజన్, రాజు, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

వైభవం.. దీపోత్సవం



రామంతాపూర్: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం తెల్లవారుజామున రామంతాపూర్‌లోని సత్యవేదుని ఆలయంలో స్వామి వారి నామాల శంకుచక్రాల దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు తిరుపతాచార్య, ఆలయ చైర్మన్ కోట్ల నర్సింహారెడ్డి, ఈవో సత్యచంద్రారెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మహా పడిపూజ



గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ సంతోష్‌నగర్‌కు చెందిన రాజు ముదిరాజ్ గురుస్వామి నివాసంలో ఆదివారం అయ్యప్ప పూజను ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శబరిమలకు తరలివెళ్లారు.

అభినందనలు



అల్వాల్: అల్వాల్ సర్కిల్ రిసాలబజార్ నివాసి కేఎల్.ఉదయ్ కుమార్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగంలో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ అందుకున్నారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదివారం ఆయనను అభినందించి సన్మానించారు.

ఉత్సాహంగా శాంతినగర్‌లో ముగ్గుల పోటీలు


ఉప్పల్: ఉప్పల్ శాంతినగర్‌లో సంక్రాంతి ఉత్సవాలను ముగ్గుల పోటీలను ఘనంగా జరుపుకున్నారు. ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో స్థానిక మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. 22వ తేదీన మల్లాపూర్‌లో కురుమబస్తీలో మహిళా సాధికారిత సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి రేవు కృష్ణయ్య, గొరిగే పెద్ద మల్లేష్, బెల్ల గట్టయ్య, పర్వతాలు, గొరిగే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

ఉప్పల్: కాంగ్రెస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడిగా కొంపల్లి బాల్‌రాజ్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పల్లె రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కపాల వెంకటేష్‌గౌడ్, నార్లకంటి భానుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మహేందర్ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీగా పెంజర రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా దండుల శంకర్, సురేష్ గుప్తా, సెక్రటరీలుగా బూత్కూరి బాలచందర్‌గౌడ్, మునిగల దుర్గాప్రసాద్‌ను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీ సభ్యుల వివరాల జాబితాను అధిష్టానం ఆమోదానికి పంపినట్లు పార్టీ నేతలు పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి మేకల శివారెడ్డి, నాయకులు బోరంపేట్ కృష్ణ, ఆకారపు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



నృత్యం.. మనోహరం..



ఉప్పల్: వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో చింతం చైతన్య శిష్య బృందం ఆదివారం నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. మహాగణపతిమ్, తిల్లాన, కృష్ణ కలాపం, అయిగిరి నందిని, శివాష్టకం, చందన చర్చిత, తదితర అంశాలను ప్రదర్శించి కళాకారులు మెప్పించారు. సిద్దిక్ష, రాజు శేషూశారణ, సాత్విక, శ్రీవాహిని, గుణ సాయిశ్రేయ తదితర కళాకారులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా.. ముగ్గుల పోటీలు



తెలుగు బుక్ ఆఫ్ రికార్డు అందుకుంటున్న మేయర్, పాలకవర్గం



ముగ్గుల పోటీల్లో మహిళలు



భారతి సిమెంట్, సవేర ఏజెన్సీ సౌజన్యంతో అందజేస్తున్న బహుమతి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పాలకవర్గం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి ఆదివారం బహుమతులను అందజేశారు. ఏవీ కన్‌స్ట్రక్షన్స్, భారతి సిమెంట్, సవేర ఏజెన్సీ సౌజన్యంతో పోటీలు ఉత్సాహంగా సాగాయి. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు, భారతి సిమెంట్ ప్రతినిధులు ఏవీపీ టి.కొండల్‌రెడ్డి, విపి మల్లారెడ్డి, టి.సతీష్ కుమార్, కే.సునిల్, నితీష్, భారతి సిమెంట్, సవేరా ఏజెన్సీ శంకర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ అధికారులు, బీఆర్‌ఎస్ నాయకులు, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



మారుతీనగర్ కాలనీలో బహుమతి అందజేస్తున్న బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లి చెరువు వద్ద మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



వెంకటాపురం సుభాష్‌నగర్‌లో బహుమతులు అందజేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



అల్వాల్ బాలాజీ ఆలయంలో బ్రాహ్మణ సేవా సంఘం మహిళా విభాగం ప్రతినిధులు



చర్లపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి పోరాటం



డైరీ ఆవిష్కరిస్తున్న నారాయరెడ్డి

మల్కాజిగిరి: పెన్షనర్ల సమస్యలపై తెలంగాణ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోషియేషన్ నిరంతర పోరాటం చేస్తుందని అసోషియేషన్ జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి అన్నారు. మల్కాజిగిరి కమిటీ ఆధ్వర్యంలో రూపొందిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఆదివారం నేరేడ్‌మెట్‌లోని అంబేద్కర్ భవన్‌లో జరిగింది. నారాయణరెడ్డి మాట్లాడుతూ అసోషియేషన్ ఆధ్వర్యంలో పెన్షనర్స్ సమస్యలను పరిష్కరించడానికి ముందుంటామన్నారు. కార్యక్రమంలో నిరంజన్, కృపాసాగర్, విజయ్‌కుమార్, రవిప్రసాద్, రామేశ్వరం, బసవరాజు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మలు భవన కార్మికులుగా నమోదు చేసుకోవాలి

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లా కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల హన్మాండ్లు చారి, ప్రధాన కార్యదర్శి పడాల బ్రహ్మచారి ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అన్నోజు కృష్ణ చారి ఆధ్వర్యంలో జిల్లా విశ్వకర్మల సమావేశం నిర్వహించారు. విశ్వకర్మలు తెలంగాణ భవన నిర్మాణ కార్మికులుగా పేరు నమోదు చేసుకోవాలని తీర్మానం చేశారు. అనంతరం ఉప్పల్ మండల స్థాయి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉప్పల్ మండల అధ్యక్షుడిగా మారోజు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా చెన్నోజు వీరాచారి, కోశాధికారిగా అలుగోజు ద్రోణాచారి, ఉపకార్యదర్శులుగా ఇంద్రకంటి కాళిదాసు, రామోజు మల్లేష్‌చారి, సలహాదారులుగా కొండోజు అశోక్‌చారి, ఉపాధ్యక్షులుగా వడ్ల యాదయ్య చారి, పోలోజు అయోధ్యరాములు తదితరులు ఎన్నుకున్నారు.

మత సామరస్యానికి ప్రతీక గార్వీ షరీఫ్ ఉత్సవాలు



గార్వీ షరీఫ్ ఉత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి తదితరులు

ఉప్పల్: చిలుకానగర్ డివిజన్‌లో నిర్వహించిన గార్వీ షరీఫ్ ఉత్సవాలకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ మహానగరం మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ఇర్షద్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జనుంపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, పల్లె నర్సింగ్ రావు, పిట్టల నరేష్, ఈరెల్లి రవీందర్‌రెడ్డి, అక్బర్, తిరుమల్, ముస్లిం మతపెద్దలు పాల్గొన్నారు.

చలో ప్రగతిభవన్ విజయవంతం చేయాలి

మల్లాపూర్: ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కారానికి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే చలో ప్రగతిభవన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యల పరిష్కార పోరాట సమితి పిలుపులో భాగంగా ఆదివారం మల్లాపూర్‌లోని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నేతలు రాజు, నరేందర్, రాజేష్, స్వాతి, ఎస్‌ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులు శశాంక్, మురళి, రమ్య, సుధారాణి, ప్రదీప్, విజయ్ పాల్గొన్నారు.